

మహిళలతో ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

# పనిచేసే పార్టీకి అండగా ఉండాలి

**కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు**

**బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

హత్నూర, నవంబర్ 6: ఆడబిడ్డగా మీముందుకు వస్తున్నా, మంచి మనస్సుతో ఆశీర్వదించాలని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం హత్నూర మండలం దేవునిగుడితండా, తెల్లరాళ్లతండా, గోవిందరాజ్‌పల్లి, లింగాపూర్, చీక్‌మద్దూర్, కొన్యాల, పన్యాల, మాధుర గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడాలేనివిధంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలుచేయనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు..**

**– నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**

ఎన్నికలు సమీపిస్తున్నవేళ కాంగ్రెస్ నాయకులు మాయమాటలుచెప్పి ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్నారని, అలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సూచించారు. పనిచేసే పార్టీకి పట్టంకట్టి అభివృద్ధిని సాధించుకోవాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధే బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తుందన్నారు. అంతకుముందు సిరిపుర మాతామానికేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నేతలు ప్రభాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, రాజేందర్, వీరస్వామిగౌడ్, శ్రీకాంత్, రవి, విఠల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌గౌడ్, వీరేశంగౌడ్, సుధాకర్, అర్జున్, రవీందర్‌నాయక్, వీరేందర్, రాజు, అజీస్, సాయి, అజ్మత్‌అలీ, క్రిష్టగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జోష్

## గులాబీమయమైన అనంతసాగర్

**ఉప్పొంగిన అభిమానం**

కొండాపూర్, నవంబర్ 6: మండల పరిధిలోని అనంతసాగర్ గులాబీమయమైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక సర్పంచ్ అనూషాఇంద్రారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. సుమారు 200 బైకులు, 150 కార్లతో కిలోమీటర్ వరకు అడుగడుగునా జన నీరాజనం పలికారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తాను 108 అంబులెన్స్‌లాంటి వాడినని, ఒక్క మిస్ కాల్ ఇచ్చినా స్పందించే వ్యక్తినని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తిని సంగారెడ్డి ప్రజలు గెలిపించుకోవాలన్నారు. 150 సార్లు ఫోన్ చేసిన స్పందించని వ్యక్తి జగ్గారెడ్డి అన్నారు. కొండాపూర్ ప్రజలు ఈ ఎన్నికల్లో జగ్గారెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పద్మావతి పాండురంగం, టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ శ్రీనివాస్, డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మన భీమ్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీం, మాజీ జడ్పీటీసీ దాదాబాయ్, మల్లాగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రుక్మోద్దీన్, రైతుబంధు సమితి మండల కో–ఆర్డినేటర్ మల్లేశం, నాయకులు జగదీశ్వర్, జడ్పీ కో–ఆప్షన్ మాజీ సభ్యులు ఆమ్రుద్దీన్, మాజీ ఎంపీటీసీ ప్రకాశం, ఫయీం, నాయకులు రామాగౌడ్, రఘునాథ్‌రెడ్డి, జలీల్, అజీమ్, ప్రభుదాస్, సత్యానందం, గురుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు స్వాగతం పలికేందుకు వచ్చిన భారీ జనం

# పటాన్‌చెరులో కారు ప్రభంజనం తథ్యం



ముత్తంగి గ్రామం నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు దీవిస్తున్నారు**

**ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు, నవంబర్ 6: పటాన్‌చెరులో కారు ప్రభంజనం సృష్టిస్తుందని, పనిచేసేవారికే ప్రజలు పట్టం గడతారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్ హాల్‌లో చిట్కుల్ గ్రామం నుంచి 200 మంది యువకులు వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. చిట్కుల్ బీజేపీ నాయకులు దస్తగిరి, హనుమంతు, రవి, యాదయ్య, వెంకటేశ్ ఆధ్వర్యంలో, ముత్తంగి గ్రామం డీఎన్ కాలనీ వాసులు, పటాన్‌చెరు డివిజన్ శాంతినగర్ నుంచి బీజేపీ నాయకులు రాకేశ్ బృందం బీఆర్ఎస్‌లో చేరింది. వీరిని కండువాలు కప్పి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలను ఆకర్శిస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాలను అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. గతంలో ఉన్న పటాన్‌చెరుకు, ఇప్పుడు అభివృద్ధి చెందిన పటాన్‌చెరుకు తేడా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోటగా ప్రజలే నిర్మించి ఇచ్చారని, తనను మూడోసారి గెలిపిస్తే తప్పకుండా మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం ఆదర్శవంతమైన అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ముత్తంగి సర్పంచ్ ఉపేందర్‌ముదిరాజ్, చిట్కుల్ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, నర్రా భిక్షపతి, మాణిక్యప్రభు, శ్రీధర్‌చారీ, మెరాజ్‌ఖాన్, ఆంజనేయులు, దుర్గయ్య, వెంకటేశ్, భుజంగం, వీరస్వామి, సందీప్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే..

పెద్దశంకరంపేట, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ కటిక చీకట్లు ఏర్పడడం ఖాయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం దక్షిణ కాశీగా పేరుగాంచిన కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని కొత్తపేట, జూకల్, సంగారెడ్డిపేట, వీరోజిపల్లి, పెద్దశంకరంపేట పట్టణంతోపాటు ఉత్తులూర్, శివయపల్లి, రామోజిపల్లి, మాడ్చుట్‌పల్లి, దానంపల్లి, మూసాపేట, భూర్గుపల్లి, మఖ్ధ లక్ష్మాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలు తప్పలేదని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

**ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..**

రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు మంచి మెజార్టీతో గెలిపించారని ఈసారి ఎన్నికల్లో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాల్‌రెడ్డి అభ్యర్థించారు. కార్యకర్తలే నా బలం.. బలగం అని... ఇప్పటి వరకు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని, మరొక్కసారి తనను ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీ పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, మండల రైతుబంధు అధ్యక్షుడు సురేశ్ గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, సుభాశ్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# దోచుకోవడం, దాచుకోవడం కాంగ్రెస్ నైజం

**చెల్లని రూపాయి దామోదర్..**

**ఎమ్మెల్యేగా ఏం అభివృద్ధి చేశారు..**

**అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్**



అందోల్: డాకూర్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

అందోల్, నవంబర్ 6: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర రాజనర్సిహా అందోల్‌లో చెల్లని రూపాయని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ అన్నారు. అందోల్ ప్రజలను దోచుకుని దాచుకోవడమే ఆయన నైజమని అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు ఆయన కంటికే కనిపించలేరని, ఇప్పుడు అధికారం కోసం అబద్ధాలు ఆడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మండలపరిధిలోని డాకూర్, కొడెకల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడు ఓట్లకోసం గ్రామాల్లోకి వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తే చేయనివ్వకుండా అడ్డు తగిలింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల కారణంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన అందోల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో ఎంతో వెనుకబడి పోయిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సహకారంతో అందోల్‌ను ఎంతో అభివృద్ధి చేశానన్నారు. దానిని గుర్తించి అందోల్‌ను మరింత అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలన్నారు. రెండు గ్రామాల్లో మహిళలు పెద్దఎత్తున హాజరై క్రాంతికిరణ్‌కు బొట్టుపెట్టి మంగళహారతులిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. యువత తీన్మార్ స్టెపులేస్తూ బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణాగౌడ్, సర్పంచులు లింగాగౌడ్, అనిల్‌రెడ్డి, సత్యనారాయణ, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అందోల్: కొడెకల్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మహిళలు